# పడుపుకరాడు

[స్థలము: కరుణానిధి గృహము. కాలము: [illegible]రయానము.

తెర ఎత్తగానే, బూజుపట్టి సున్నాలులేక పెల్లలూడి వస్తున్న గోడలతో వున్న కరుణానిధి ఇంట్లో ఒకహాలు. ఆ గోడలకు పాత ఫోటోలు. ఒకటో రెండో క్యాలెండర్లు. ఎదురుగుండా గోడలోనుండి లోపలికి పోవడానికి ఒక ద్వారము. దానికిటూఅటూ రెండు కిటికీలు. ఒక ప్రక్క బట్టల స్టాండు. దానినిండా మాసిన బట్టలు. హాలుమధ్య ఒక కుర్చీ, టేబిల్. కుర్చీమీద కూర్చుని వ్రాతలో లీనమై ఉంటాడు కవి కరుణానిధి. తొడుక్కున్న చొక్కా, పంచె మాసిపోయుంటాయి. జుత్తు రేగిపోయి ముఖం మీద పడుతూంటుంది.

కాంతమ్మ కుడివేపునుండి ప్రవేశం. మాసిన చీర; దువ్వుకోన్నా తల వెంట్రుకలు అక్కడక్కడ లేచి ఉంటాయి. కరుణానిధిని చూసి భారంగా నిట్టూరుస్తుంది. చీర కొంగు నడుంచుట్టు బిగించి కరుణానిధి ప్రక్కన నిలబడుతుంది.]

కాంతమ్మ: ఏమండీ!

కరుణానిధి: (పలకడు).

కాం: ఏమండీ!

పాత్రలు:

కరుణానిధి: కవి; వయస్సు సుమారు 45 సం॥

కాంతమ్మ: కరుణానిధి భార్య; వయస్సు సుమారు 40 సం॥

రాజా: కవిగారి పెద్దకొడుకు. వయస్సు సుమారు 22 సం॥

రమణ: కవిగారి చిన్నకొడుకు. వయస్సు సుమారు 20 సం॥


శర్మ: కవిగారి తమ్ముడు. వయస్సు సుమారు 28 సం॥

కిరాణాషాపు యజమాని, పాలవాడు, పోస్టుమేన్, తదితరులూ.

క:......................

కాం: (బిగరగా) ఏమండోయ్!

(కరుణానిధి తల ఎత్తకుండా 'ఊఁ' అని తన పనిలో లీనమైపోతాడు).



# బహుమతి పొందిన నాటిక

## రచన.. నవ్యశ్రీ

కాం: (కోపంతో) ఏమండోయ్! మిమ్మల్నే! ఏం చెముడా మీకు? అయ్యో రాత! అన్ని అయిశ్వర్యాలకుతోడు ఇంకా ఆ అదృష్టం కూడానా?

క: (తల పైకెత్తి భార్యనుచూసి చిరునవ్వు నవ్వి నిట్టూర్చి మళ్ళీ తనపనిలో తాను లీనమై పోతాడు.)

కాం: (గట్టిగా) ఏమండోయ్! మిమ్మల్నే! అరచి అరచి నా గొంతు పడి పోతున్నది. నాకింక అరచే ఓపిక లేదు. నేనింక ఈ సంసారం చెయ్యలేను. నాలో సహనం నశించింది. మీరంతా ఇంకేమైనా చేసుకోండి. నే నెక్కడికైనా పోతాను.

క: (విసుగుతో) అబ్బబ్బా! వెధవగోల! ఒక్క క్షణం ప్రశాంతంగా వ్రాసుకో నివ్వరు. మంచి భావాలు తట్టి, ఆవేశం పుట్టి పద్యాలు రాద్దామని కూర్చుంటే ఇప్పుడేనా ఈ వెధవ సొదంతా?

కాం: (గద్గద స్వరంతో) అవును! అనండి! నాది వెధవ సొదే. అవతల కంఠం మీదకొస్తుంటే ఇతరుల మీద కవిత్వాలు వెలగ బెడుదురుగాని! కవిత్వాలు! కూడూ, గుడ్డా ఇవ్వలేని కవిత్వా లెందుకు కాల్చడానికి?

క: (కోపంతో) నోర్ముయ్యి! నీ బ్రతుక్కు నువ్వు నా కవిత్వాన్ని నిందించడం కూడానా! నువ్వు నన్నెన్నన్నా పడతాను గాని, నా కవిత్వాన్ని పల్లెత్తు మాటన్నా సహించను.

కాం: (కోపంతో) సహించరు! ఇంట్లో వాళ్ళు ఎట్లాగో నానా తంటాలు పడి అదమైన గడికంచి పరిగా పెముకి భోజనం అందిస్తుంటే మీ రెన్ని కథ లైనా రాస్తారు! ఎన్ని కవితలైనా అల్లుతారు! మీకేం తెలుసు నేను పడేబాధ?






"భోగిపండ్లు"

—చిత్రం: వి. పూర్ణానందశర్మ

# ★ పడుపుకూడు ★

క:-ఓహోహో! మహాపెద్ద బాధపడి సంపాదించి పెట్టేస్తున్నావు! (హేళనగా) మీ పుట్టింటినుంచి కొల్లలుగా రూపాయలు తెచ్చి మా పొటలు నింపేస్తున్నావ్!

కాం:-(కోపంతో) లేకపోతే మీ సంపాదనతోనే ఈ సంసారం సాగుతున్నదిగదూ! (హేళనగా) ఆహాహా! మీరు వ్రాసిన నవలలూ, కథానికలూ, గేయాలూ, పద్యాలూ కొల్లలుగా, రాసులు రాసులుగా కుప్పలు కుప్పలుగా రూపాయల వర్షాన్ని మన యింట్లో కురిపించి అష్టయిశ్వర్యాలతో తులతూగిస్తున్నాయి గదూ మనను?.

క:-(కోపంతో) నోర్ముయ్యి ఇడియెట్! నీ బ్రతుక్కి నా కథలను హేళన చెయ్యడం కూడాను. నా కథ ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యము పది లక్షల రూపాయిలు నా ఒక్క పద్యానికి సాటిరావు. అయినా డబ్బుకోసము, ఈ నా కథలను, నా రచనలను, నా భావాలను అమ్ముకుంటాననుకున్నావా?.

కాం:-(వ్యంగ్యంగా) ఇమ్మనమన్నా మీ కథలకు డబ్బిచ్చే తెలివితక్కువ వాడెవడు? మీ కథలు చదివే దౌర్భాగ్యం పాఠకలోకానికి పట్టనందుకు ఆ పరమాత్ముని ఎంతైనా నుతించొచ్చు!.

క:-(కోపంగా) మహోత్కృష్టమైన ఆశయాలతో, ఉన్నతాదర్శాలతో మధ్యతరగతి జీవితాలను చక్కగా ప్రతిబింబింపచేసి, దేశానికీ, ప్రజలకూ సందేశాలనిచ్చే నా కథలను తుచ్ఛులు తాకడానికి కూడా అర్హులుగారు! నా పవిత్రమైన రచనలను నా కంఠంలో ప్రాణము ఉండగా విక్రయించను.

కాం:-అయితే ఇకముందునుంచి సంసారం జరగడంకూడా ఉత్తదే! ఇంతవరకూ నానాయాతనలూపడి ఈ సంసార రథాన్ని ఈడ్చాను. ఎంతకాలం ఒక్కదాన్ని ఇంతసంసారం యీడ్వగలను? (విచారంగా) పెద్దవాడికా చదువుపూర్తికాలేదు. రెండోవాడు నానా అల్లరిగా తిరుగుతున్నాడు. ఇంకో కరువులో అధికమాసంలాగ మా తమ్ముడుగూడా ఉద్యోగంపోయి మనమీదే ఊరేగుతున్నాడు.

క:-(సానునయంగా)పిచ్చిదానా! జన్మందుఃఖం। జరాదుఃఖం। జాయాదుఃఖం పునఃపునః। సంసారసాగరం దుఃఖం। తస్మాత్ జాగ్రత। జాగ్రత!' అన్నాయి శాస్త్రాలు. అంతా దుఃఖమయం.

కాం:-(కోపంగా) అవును! మీకేం? కుర్చీమీద కూర్చుని కవిత్వాలు చెప్తారు! శోకాలు వల్లేస్తారు! (విచారంగా) మీరే చెప్పండి! ఇట్లా ఏ పనీపాటూ లేకుండా కూర్చుంటే ఈ సంసార రథం సాగేదెట్లా చెప్పండి? మీరే ఏదో చూడాలిగాని!

క: పిచ్చిదానా! మనమేం చూడగలం చెప్పు? అంతా భగవంతుడు చూడాలిగాని!

కాం:-భగవంతుడు చూసాడు?! గాలిలో దీపంపెట్టి 'భగవంతుడా నీదేం భారం!' అంటే దీపాన్ని భగవంతుడు ఆరకుండా చేసాడా? మానవప్రయత్నమంటూ చేస్తే దానిమీద భగవంతుడు చేయూతనిచ్చి ఆ కార్యము సఫలం అవడానికి తోడ్పడుతాడు.

క:-కాంతా! నువ్వు చాలా అమాయకురాలివి! పరమాత్ముని కరుణవుంటే మానవప్రయత్నం లేకుండానే ఎంత కష్టమైన కార్యమైనా తృటిలో నెరవేరుతుంది.

కాం:-(హేళనగా) అక్షరాలా నెరవేరుతుంది! తప్పకుండా నెరవేరుతుంది! (విచారంగా) ఎందుకు మమ్మల్నిలా గొంతుకోస్తారు చెప్పండి? బి. ఎ. ప్యాసయ్యారు! ఇంట్లో కూర్చుని ఆశయాలు, ఆదర్శాలు, లోకకళ్యాణమంటూ తెల్లకాగితాలు నలుపు చేస్తూ కూర్చుంటే జరిగేదెట్లా?

క:-(విసుగ్గా) అయితే నన్నిప్పుడేం చేయమంటావు? ఉద్యోగం చేయమంటావా? (కోపంగా) ఒకరి క్రింద ఒదిగి పనిచెయ్యడం నాకు యింటావంటా లేదు. ఉద్యోగం చేసి వంశానికి మచ్చతెమ్మంటావా? నా క్రింద ఒకరు పనిచెయ్యాలేమోగాని....

# ★ పడుపుకూడు ★

కాం:-(కోపంతో) ఇంక ఆపండి! 'మా తాతలనాడు నేతులు త్రాగాము; మా మూతులు వాసన చూడండి' అని ఇంట్లో గోర్లుగిల్లుకుంటూ కూర్చుంటే జరగడానికివి ఆ నాటి సంసారాలా చెప్పండి? మీ పూర్వులు అట్లా చెయ్యబట్టేగదా ఈ నాడు మన మీ గతికొచ్చాం! కూర్చునితింటే కొండలైనా కర్పూరంలా హరించుకపోతాయి. (విచారంగా) మీకు మాత్రం నే చెప్పేదేముంది? మీకు తెలియని విషయాలు గనా? కాలం మారింది! కాలానికి అనుగుణంగా మనమూ నడుచుకొని సరిపెట్టుకోవాలి. గాని వంశప్రతిష్ఠ, వంశగౌరవం అంటూ ప్రాకులాడితే ఎట్లా చెప్పండి?

క: పిచ్చిదానా! అందరిలాగా కాలానికి కట్టుబడి మనమూ నడిస్తే మన గొప్పతనం ఏముంది చెప్పు? కాలానికి, పరిస్థితులకి ఎదురీది వాటిని ఎదిరించి జయించి కాలాతీత వ్యక్తి అనిపించుకున్నవాడే ధన్యుడని!

కాం: (ఉబికివచ్చే దుఃఖం ఆపుకుంటూ) ఛీ! ఏం మనిషో? ఏం జన్మో? ఇదంతా నా ఖర్మ! తెలిసినవాడికైనా చెప్పొచ్చు; తెలియనివాడికైనా చెప్పొచ్చు; తెలిసీ తెలియని వాడికి చెప్పడం బ్రహ్మతరంగాదు. అంతా నా ఖర్మ! (చేతుల్లో ముఖందాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తుంది).

క: (తనలో తాను చిరునవ్వు నవ్వుకుని భార్యను సమీపించి ఆమెను బుజగిస్తూ) పిచ్చిదానా! ఎందుకీ ఏడుపు? ఏడ్చినంత మాత్రంలో పరిస్థితులు మారతాయా? పోనీ నువ్వే చెప్పు నన్నేం చెయ్యమంటావో? ఉద్యోగం చెయ్యమంటావు! అంతేనా? బాగా నేవుంది. ఒక్క సంగతి ఆలోచించు! వయస్సంతా మళ్ళి వార్థక్యంలో కాలుపెట బోయే నాకు ఎవ్వడుద్యోగమిస్తాడు చెప్పు? ఉత్సాహవంతులైన యువకులు వేనకువేలు బి. ఏ. లు, ఎం. ఏ. లు ప్యాసయి ఉద్యోగం కోసం తహతహలాడుతూ ఆఫీసులచుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ పడిగాపులు పడుతుంటే నావంటివాడికి ఎవ్వడుద్యోగమిస్తాడు చెప్పు?

కాం: (చీరచెంగుతో కండ్లొత్తుకుని) అవును. సమయం దాటిపోయింది. చేతులు కాలాక ఆకులుపట్టుకుంటే లాభమేముంటుంది? (కొంచెంసేపు ఆగి) పోనీ నేనొకటి చెప్తాను చేస్తారా?

క: ఏమిటది?

కాం: చేస్తారా?

క: ముందు అదేమిటో చెప్పు!

కాం: చేస్తానంటే చెప్తాను.

క: (మీదకుచూచి ఆలోచించి, గంభీరంగా) అది నా అంతరాత్మకు విరుద్ధం కానంతవరకూ, నా ఆత్మగౌరవానికి భంగం కానంతవరకూ నేను చేయగలిగిన ఏ పనైనా చేస్తాను. (విచారంగా) కాంతా! ఇంట్లో ఇంత బాధపడుతుంటే నాకుమాత్రం సంతోషమా చెప్పు? ఆ బాధలనుండి, కలతలనుండి కొంతసేపైనా విముక్తిపొంది మనస్సుకు మరో పని కల్పిద్దామనే ఆశతోనే ఈ కథలూ అవీ వ్రాయడం!

కాం: మొన్నవచ్చిన రంగనాథంగారు తెలుసా?

క: (ఆశ్చర్యంగా) ఎవరూ? (ఏదో జ్ఞాపకంవచ్చినవాడిలా తలపంకించి) అవునవును! ఆ సినీమా ప్రొడ్యూసర్ రంగనాథమా? మొన్న 'సూర్యం' తీసుకొచ్చాడు!

కాం: అవును. అతడే! మీ స్నేహితుడు తీసుకొచ్చిన ప్రొడ్యూసరే! అతగాడు ఈ రోజుదయం కబురంపాడు!

క: (కుతూహలంతో) ఏమని?

కాం: అతను తీయబోయే కొత్త ఫిల్ముకి కథా పాటలూ వ్రాయాలిట. మీకు 'ఊఁ' అంటే తక్షణమే అయిదువేల రూపాయిలకు కాంట్రాక్టు వ్రాసుకోడానికి సిద్ధంగా వున్నాడుట.

క: (ఉలికిపడి) ఏమన్నావ్?

కాం: (కంగారుగా) ఏమంటారు?

క: (కోపంతో) ఏమంటానా? నువ్వు, సూర్యంగాడు, ప్రొడ్యూసరూ అంతా కలిసి కట్టగట్టుకొని గంగలో దూకమంటాను! ఇదా మీ పన్నాగం? ఈ కరుణానిధి కంఠంలో ప్రాణమున్నంతవరకూ తన కవితాకన్యను ఇతరులకు విక్రయించడు! విక్రయించలేడు! విక్రయించబోడు! 'బాలరసాలసాలనవపల్లవ కోమలకావ్యకన్యకన్ కూళలకిచ్చి అప్పడుపుకూడు భుజించుటకన్న' గవర్నమెంటును బంజరుఅడిగి దుక్కపట్టుకుని దున్నుకుని బ్రతుకుతాను. నా ప్రాణాలైనా సంతోషంతో అర్పణచేస్తుంటాగాని నా కవితాకన్యను, నాగారాబుపట్టిని ధనమదాంధత చెలరేగ కండ్లు పొరలుగ్రమ్మి గర్వితులైన ఈ హృదయంలేని సినీవాలాల కబంధహస్తాలలో నలిగిపోనిస్తానా? ఏ తండ్రి తన 'గారాబు తనయను' కసాయివారల కరకు కత్తుల పాలేసాడు? నేను సహించలేను! నేను అమ్ముకోలేను! ముమ్మాటికీ అమ్మను! అది నా బిడ్డ! దాన్ని నేనమ్మను. అది ఎప్పటికీ సాధ్యపడదు! ముమ్మాటికి అసంభవము!

కాం: (కోపంగా) అవును! అసంభవము! ఈ సంసారాన్ని నేనొక్కరనే నడపడం కూడా అసంభవము. అంతరాత్మ, ఆత్మగౌరవమూ మీ ఒక్కరికే వున్నాయి! మీ ఒక్కరి శరీరంలో నే చీమూ, నెత్తురూ ప్రవహిస్తున్నాయి. మాకు లేవూ ఆత్మగౌరవమూ, అంతరాత్మా? మేము ఉదయంలేచి ఆత్మగౌరవాన్ని చంపుకుని అంతరాత్మని అంతమొందించుకుని ఎక్కే గుమ్మం ఎక్కుతూ, దిగే గుమ్మం దిగుతూ ప్రతి



పంటచేలో కర్షక దంపతులు

—చిత్రం: అచ్యుతరావు, పుల్లేటికుర్రు]

# ★ పడుపుకూడు ★

వారిని 'దేహి' అని యాచిస్తూ మీకు సరిగా వేళకి భోజనం అందిస్తే మీరు అంతరాత్మ, ఆత్మగౌరవమూ అని ఉపన్యాసా లిద్దురు గాని! ఇప్పుడేం చేస్తారు? ఛీ! ఇంత కర్కశ హృదయులుంటారనుకోలేదు ఈ ప్రపంచంలో! అయినా మిమ్మల్ని నిందించి లాభమేమిటి! ఇదంతా నా ఖర్మ.

క: (కోపంతో) ఛీ వెధవ కొంప! పాడు మనుష్యులు! ఒక్క క్షణం విశ్రాంతి వుండదు. మనశ్శాంతి అసలే శూన్యం. ఒక్క ఘడియకూడా నిలవలేను పాడు కొంపలో! (వెళ్లిపోతాడు).

కాం: అవును! పాడు కొంపే! అంత అసహ్యించుకో నక్కర లేదు. ఈ కొంపలోనుండి పోయే కాలము కూడా దగ్గరపడుతున్నది లెండి! కొద్దిరోజులలో మనల్ని వుంటామన్నా వుండనీయరీ కొంపలో! మెడపట్టి బైటికి గెంటుతారు. కొద్దిరోజులలోనే ఆదావా డిక్రీ అసలుజరిపి ఎలాగూ వేలంపాడేసారు ఈ కొంపని. అప్పుడు అంతా బయటికి వెళ్లాము. (కళ్యాణనిధి ఒక్క క్షణం ఆగి కోపంగా భార్యను చూసి పెద్ద అంగ లేసుకుంటూ ఎడమ వైపుకి పోతాడు.)

[చీకటిలో కండ్లు కడుపెట్టుకుని ఏడుస్తూంటుంది కాంత. ప్రవేశం రాజా. ఇరవై రెండేడులుంటాయి. మాసిన వరాయి. కలీ లాల్చీ తొడుక్కుని ఉంటాడు. కుడివైపు నుండి ప్రవేశించి, ఏడుస్తున్న తల్లినిచూసి నిర్ఘాంతపోయి కొంతసేపటికి తెప్పిరిల్లి బొంగురుపోయిన గొంతుకతో 'అమ్మా'! అని పిలుస్తాడు. రాజా పిలుపు విని ఉలిక్కిపడి కండ్లు తుడుచుకుని తలెత్తి రాజావంక చూస్తుంది కాంత.]

.కాం: గద్గద స్వరంతో) ఏం నాయనా?

రా: (గద్గదికంగా) ఏడుస్తున్నావా అమ్మా?

కాం: (వచ్చే ఏడ్పును దిగమ్రింగుకుంటూ) ఏడ్వక చేసేదేముంది బాబూ? అంతా సర్వనాశన మవుతోంది. ఇంట్లో ఒక్క ఇత్తడి బొచ్చెకూడా లేదు. ఇంత వరకూ ఇంట్లో వస్తువులన్నీ మార్చుకు తిన్నాము. ఎన్నో అప్పులు పుట్టినంత మటుకు చేశాము. ఇంక అప్పిచ్చే వాడు కూడలేదు. దావా డిక్రీ అయి అమలుకు సిద్ధంగావుంది. ఇక తినేదేముంది నాయనా! తలదాచుకోవడానికి వున్న ఈ జాగాను కొంపకూడ కరువైపోతుంది ఇంక మనకు. ఆయనచూస్తే కొంప లంటుకపోయినా కుల గౌరవమో అంటూ కూర్చున్నారు.

రా: (భారంగా నిట్టూర్చి ఏదో స్ఫురణకు వచ్చినట్టు తలపంకించి) అమ్మా! అన్నట్టు 'సూర్యం' గారు మొన్న తీసుకొచ్చిన ఫిల్మ్ ప్రొడ్యూసరుతో నాన్నగారు తన సినిమాకు మాటలు, పాటలూ వ్రాయడానికి ఒప్పుకున్నారటగా?

కాం: అవున్నాయనా! అయిదు వేల రూపాయిలకు కంట్రాక్టు కూడా వ్రాసి డబ్బంతా అడ్వాన్సుగా ఇస్తామన్నారు గాని...

రా: (ఆత్రుతగా) ఇంకా కానీ, అంటా ఏమిటమ్మా? అయిదు వేల రూపాయిలంటే మాటలా? అమ్మా! అయిదు వేల రూపాయిలతో మన అప్పులన్నీ పటాపంచలైపోయి, మన కష్టాలు గట్టెక్కి......

కాం: (విచారంగా) కాని మనమా అదృష్టానికి నోచుకోవద్దా బాబూ? మనను ఇంకా ఇట్ల కష్టపడుతూనే వుండమని భగవంతుడు నొసట


గ్రాము: "CONCERNS" • ఫోన్ నెం. 334

స్వతంత్ర ఎంటర్‌ప్రైసెస్
టైప్ ఫౌండర్సు & బ్లాక్ మేకర్సు
పోస్టు బాక్సు నెం. 342 • బకింగ్‌హాంపేట పోస్టు • విజయవాడ-2

ప్రింటింగ్ టైప్సు
ప్రింటింగ్ ఫర్నిచర్
లైన్, హాఫ్‌టోన్ & కలర్ బ్లాకుసు
రబ్బరు స్టాంపుసు వగైరాలకు
మాతో సంప్రదించండి



హృదయపూర్వకాభినందనలు



ఈ స్వర్ణోత్సవ
శుభసమయమున
"ఆంధ్ర పత్రిక"కు
ఆంధ్ర పాఠకలోకానికీ, సహృదయ పూర్వకముగా సమర్పించు శుభాభినందనలు...!!
ఆంధ్ర పాఠకలోక ఆదరాభిమానములను అందుకొనిన అమూల్య కథాసంపుటములు....!!!
"వెన్నముద్దలు" : : "తొలకరి జీవితం"
(పిల్లల కథల సంపుటి) (కథానికలు)
—: రచయిత :—
తంగెళ్ల పాండురంగశర్మ
విజయవాడ-1.
"NVKR Advtg"

ప్రాణాడు కాయనా! నేనూ అల్లాగే అనుకున్నాను. ఇంక మన కష్టాలు తీరతాయి; లోకంలో మనమూ మనుషులలా తలెత్తుక తిరగగలము; మన జీవితంలో ముసురుదినాలు గతించి వసంతాగమనము అవుతుందని ఆశించాను. కాని (కొంచెం ఆగి) ఇక మన జీవితాలలో వసంతాలుండవేమో! జీవితంలో మళ్ళీ తిరిగి ఉషోదయం రాదేమో?

రా: అదేమిటమ్మా అట్లా గంటావు? (ఆశ్చర్యంతో) నీ మాటలు నాకు చాలా వింతగావున్నాయి! నాకంతా అయోమయంగా వుంది.

కాం: అవును బాబూ! నా మాటలు ఎవ్వరికీ బోధపడవు. ముఖ్యంగా ఈ యింట్లో! అందులోనూ ముఖ్యంగా మీ నాన్నగారికి. ఆయనకు ఇతరులను అర్థంచేసుకోడం తెలియదు. తెలిసినా అట్లా ఆయన అర్థంచేసుకోడానికి ప్రయత్నించరు! 'ఆత్మగౌరవమూ! అంతరాత్మ!' అని ఆక్రోశిస్తారుగాని ఇతరుల వారుకూడా తనవంటి వారే అనే గుర్తింపు ఆయనకు లేదు. ఇతరుల బాధలతో ఆయనకు ప్రమేయం లేదు. (కోపంగా) ఇంకా ఈయన తన కథలద్వారా కవితలద్వారా ఉత్కృష్ట ఆదర్శాలను, మహోన్నత తాత్వికాలను ప్రజలకు పంచిపెట్టి దేశానికి సందేశాలిస్తారుట? ఇంట్లోవాండ్లు ఎటా చచ్చినా ఆయనకేం? మహారాజా! ఎద్దుపుండు బాధ కాకికేం తెలుసు?

రా: (ఆతృతగా) ఏం జరిగిందమ్మా? ఇంతకీ నాన్న ఏమన్నారమ్మా?

కాం: (నిర్లిప్తతగా) ఏమన్నారా? విను. (కోపంగా) ఆయన మీ ముద్దుచెల్లెల్ని ధనంకోసం ఇతరులకమ్ముకోరుట! పడుపుకూడు తిని పొట్టనింపుకునేకన్నా ప్రాణాలు విడవడానికైనా ఆయన సంసిద్ధంగా వున్నారుట!

రా: (త్రుళ్ళిపడి ఆశ్చర్యంగా) నా ముద్దుచెల్లెలా? నాకో చెల్లెలుందా? ఆమెను అమ్ముతారా? పడుపుకూడా? నాకంతా అయోమయంగావుంది. నాకేం అర్థంకావటంలేదు. అమ్మా! నువ్వు జాగ్రదవస్థలో ఉండే మాట్లాడుతున్నావా? (విచారంగా) లేక వేదనా భరితమైన ఈ సంసారసాగరం ఒంటరిగా ఈదలేక మతి కాని చలించిందా?

కాం: (విచారంగా) అవున్నాయనా! నాకు మతి చలించింది. ఇంకొద్ది రోజులలో ప్రాణమే పోతుంది. (గంభీరంగా) పోనీ నా ప్రాణంపోయినా ఆయన మనస్సు కుదుటబడి సంసారం సరిగా చూసుకుంటే అంతకన్నా కావలసిందేముంది? కాని నాయనా ఎందరి ప్రాణాలు పోయినా, ఇటు సూర్యుడటు పొడిచినా ఆయన బుద్ధి మారదు. (నిట్టూర్చి) నాకు తెలుసు!

రా: (ఆతృతతో) ఏమిటమ్మా? అసలేం జరిగిందమ్మా? సరిగా చెప్పమ్మా? నీమాటలు నేను ఎంత ప్రయత్నించినా అర్థం చేసుకోలేక పోతున్నాను. ఎందుకింత బాధపడి పోతున్నావమ్మా?


కాం: (నీరసంగా) నా జీవితం బాధ కాక మరేమిటి బాబూ? బాధలో పుట్టాను! బాధలో పెరిగాను. బాధలోనే నశిస్తానేమో? నేను జీవించివుండగా నాకీ బాధలు తప్పవు!

(ఇంతలో 'బాధే సౌఖ్యమనే భావన రానివోయి! ఆ ఎరుకే నిశ్చలానందమోయి!' అనే పాట పాడుకుంటూ రమణ ప్రవేశిస్తాడు ఎడమవైపునుండి. పైజమా, కల్లీలాల్చీ. రేగినజుత్తు ముఖంమీద పడుతుంటే మాటిమాటికీ మీదికి తోసుకుంటూంటాడు.]

ర: (ఇద్దరిని చూసి ఆశ్చర్యంతో) ఏమిటమ్మా? బావమీద లెక్చర్ దంచేస్తున్నావ్.

(169-వ పేజీ చూడండి)


# లల్లూరాంవారికి ధన్యవాదాలు...



ది 16-12-57 న మా కారుమూరు (రేపల్లె తాలూకా) గ్రామములో జరిగిన అగ్నిప్రమాదంలో చాల ఇండ్లతోపాటు మా యిల్లూ పూర్తిగా కాలిపోయింది. మా నగలు, డాక్యుమెంటులు, కరెన్సీలు అన్నీ కూడా మేము 1953 లో కొన్న లల్లూరాంవారి ఇనుపపెట్టెలో ఉండిపోయినవి. అవన్నీ ధ్వంసమై ఉంటాయని భయపడ్డాం. కాని చివరకు పెట్టె తెరచిచూడగా అంతా చెక్కుచెదరకుండ మాకు దక్కాయి. లల్లూరాంవారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

—ముత్తునేని వెంకటేశ్వరరావు,

10-9-58

వేలాది రూపాయిల విలువగల మానగలు, డాక్యుమెంట్లు వగైరా లన్నిటికీ
లల్లూరాం కంపెనీవారి ఇనుపపెట్టెలు అన్ని రకముల రక్షణ, భద్రత నివ్వగలవని రుజువైంది.

మీ అవసరాలకు: **లల్లూరాం అండ్ కో.,** కొత్తపేట, విజయవాడ-1. ఫోను 584:

షో రూం:- మారుతిటాకీస్ ఎదుట, పార్కురోడ్డు, విజయవాడ 1 : బ్రాంచి:- 2/156, బ్రాడ్వే, మద్రాసు 1

N V K R advtg

# ★ పడుపుకూడు ★

(87-వ పేజీ తరువాయి)

నాట్ బదర్! ఏమిటల్లా ముఖం వ్రేలవేశావ్? (విచారంగా) వాతావరణమంతా బాధామయమై కన్పిస్తున్నదే?!

రా: అవునురా తమ్ముడూ! వాతావరణమంతా బాధామయమే! (కఠినంగా) ఎవరెంత బాధపడుతున్నా నీకమాత్రం చీమ కుట్టినట్టైనా వుండదుగదూ? నీ సినిమాలు, సిగరెట్లూ నీ విలాసాలు ఎటాగో నీకు గడిచి పోతున్నాయి. ఇంట్లో బాధలు నీకెల్లా కనిపిస్తాయి?


ర: (నిపతితో చిన్న చిరునవ్వునవ్వి) అమ్మా! నేనొకటి చెప్తాను వింటావూ? (కాంతా, రాజా రమణ ముఖంలోకి కుతూహలంతో చూస్తారు)

ర: ఏమంటావమ్మా?

కాం: (నీరసంగా) ఊఁ!

ర: శాస్త్రాలు ఏమంటున్నాయో తెలుసా? బాధే సౌఖ్యమని ఘోషిస్తున్నాయి. అదే 'దేవదాసు' సినీమాలో 'ఘంటసాల' కూడా తన కంచుగంటలాంటి కంఠంతో 'సుబ్బరామన్' అందించిన శ్రావ్యమైన, మధురాతి మధురమైన సంగీతం సహకారంతో సందేశం అందించాడు ఆంధ్రదేశానికి. అసలు బాధే సౌఖ్యం! ఆనందం! బాధే స్వర్గం! బాధామయం జగం! బాధను చిరునవ్వుతో ఆహ్వానించాలి! ఆహ్వానించి ఆరాధించాలి! అలా ఆరాధించిన వ్యక్తి అతీతుడు! మహాత్ముడు! కష్టసుఖాలు, కలిమిలేములు కావడికుండలు! కష్టాన్ని సుఖంలాగే ఆనందంతో ఆహ్వానించాలి. తటాకంలో తామర పువ్వుని చూడు! తటాకంనిండుగా నీరున్నపుడూ, తటాకం ఎండిపోయినపుడూ కూడా ఒక్కలాగే వికసించి వుంటుంది. మానవుడు కూడా తామరపువ్వు స్థాయికి రావాలి!

కాం: (కోపంతో) రమణా! నోర్ముయి! (రమణ నిర్ఘాంతపోయి మాట్లాడడం మానేస్తాడు) వెధవా! కవిత్వం చెపుతున్నావుగా? కవిత్వం! మీ నాన్న కవితలల్లి, కథలుచెప్పి సంసారాన్ని ఈగతికి తెచ్చారు. ఇంక నువ్వా మిగిలిందాన్నుద్ధరిద్దుగాని? ఇరవై ఏళ్ళొచ్చి గాడిదలా ఎదిగి రోడ్లమీద తిరిగి స్నేహితుల డబ్బుతో సినీమాలు చూసి నాలు అవాకులూ చెవాకులూ వాగినట్లుంటరా సంసారముండేను? (విచారంగా) మేము పడే బాధ నీకేం తెలుసు? పూట గడవడం ఎంత కష్టంగావుందో నీకేం తెలుసు? నువ్వొక్కనాడు ఒక రూపాయి సంపాదిస్తే దానికష్టం నీకు తెలుస్తుంది! ఆయనేమో ఆత్మగౌరవము, అంతరాత్మ అనుకుంటూ ఇంట్లో కూర్చుని ఏవేవో కాకమ్మకథలూ, పిచ్చికమ్మకథలూ వ్రాసుకుంటూ ఉద్యోగం చెయ్యకుండా అఘోరిస్తున్నారు. మీరేమో అప్రయోజకులై ఊరిమీద తిరగండి! (గద్గదికంగా) ఈ సంసారం ఏ ఆధారం లేకుండా అబలను ఎంతకాలం నడపగలను చెప్పండి? ఇంట్లో సామానన్నీ అమ్ముడయిపోయాయి. ఇంటిమీద డిక్రీ



**రచయిత**

రచయిత "నవ్యశ్రీ" అసలుపేరు శ్రీ ఆదిపూడి వెంకటరావు; జన్మస్థలం విజయనగరం విద్యాభ్యాసం విజయనగరంలో బి. ఎస్‌సి పట్టభద్రుడు అభిమాన విషయం భౌతికశాస్త్రం. తండ్రి శ్రీ ఆదిపూడి వెంకటరంగారావు. 1956 నుంచి రచనలు సాగిస్తున్నారు వయస్సు 23 ఏళ్ళు మాత్రమే.

అమలుకు తయారుగావుంది. ఇంక మీరంతా ఏంచేసుకుంటారో చెప్పండి!

ర: [ప్రాధేయ పూర్వకంగా] అమ్మా! నా మాటల్లో నీ మనసుకు నొప్పి కలిగితే క్షమించమ్మా! కాని ఒక్క చిన్న విషయం చెప్తాను. వినుకోవుగదా? (రాజా రమణని ఆశ్చర్యంగా చూస్తాడు. కాంతి 'ఊఁ కాని!' అన్నట్టు చూస్తుంది.) అమ్మా! మనము బాధపడుతున్నామని మనలో మనము కుమిలి కుమిలి ఏడ్వడంవల్ల బాధలేమైనా తగుతాయా చెప్పు? అయినా ఎంతకాలం కటిక చీకటి కాపురం చేస్తుంది? పన్నెండు గంటలు! తరువాత ఉషోరేఖలు కనిపించడం మానుతాయా? 'బాధ! బాధ!' అంటూ కుమిలిపోవడంవల్ల అసలే కష్టాలతో కలతపడ్డ మనసును మరింత కలత పెట్టుకోవడంతప్ప ప్రయోజనమేమిటమ్మా? అందుకేనమ్మా కాసేపైనా ఈ కష్టాలు మరచిపోదామనే వుషారుగావుండ ప్రయత్నిస్తుంటాను.

రా: (భయంతో) ఏమిటో నాకంతా భయంగావుందిరా తమ్ముడూ! ముందు రాబోయేవి ఇంతకన్నా గడ్డుదినాలుగా కనపడుతున్నాయిరా! నీమాటలునమ్మశక్యంగా కుండావున్నాయి (విచారంగా) మన మధ్య తరగతి జీవితాలు శాశ్వత సంధ్యలు! వెలుగయినా బాధలేదు! చీకటైనా బాధలేదు! కాని రెంటికీ నడి సంధ్యలో వున్నవాడికి మోక్షంలేదురా! (నిరాశగా) అమ్మన్నట్టు మన జీవితాలు బాధలో అంతమవ వలసిందేనేమో?

ర: (సానునయంగా) అంత నిరాశావాదివవకురా అన్నయ్యా! కాలం కలకాలం ఒక్కరీతిగా వుండదు. (ఏదో స్ఫురణకు వచ్చినవానిలా ముఖంపెట్టి) అమ్మా! ఇంక మనకేం బాధలేదు! గాడితప్పిన జీవితాలు ఒక గాడిలో మరల పడినట్టే! 'సూర్యం' గారు తెచ్చిన ఫిల్ము ప్రొడ్యూసర్ నాన్నగారు తన చిత్రానికి మాటలు పాటలు వ్రాయడానికి అంగీకరించారుట!

రా: (ముఖంలో ఆశ్చర్య కుతూహలములు మేళవించగా) ఏదో ఇందాకా మా ముద్దు చెల్లెలన్నావు? ఈ సందట్లో ఆ విషయమే మర్చిపోయాను. అసలు విషయమేమిటో వివరంగా చెప్పమ్మా!

ర: (రాజావంక ఆశ్చర్యంగా చూసి తల్లివంక తిరిగి ఆశ్చర్యంతో) మాకు ముద్దు చెల్లెలా?! అమ్మా! ఏమిటమ్మా మాకో ముద్దు చెల్లెలుందా?! (మీదకు చూసి) హరి భగవాన్! ఈ బాధలు చాలక కడుపులో అధిక మాసంలాగ పైగా మా పీకలమీదకో ఆడపిల్లకూడానా? (ఆ మాటలకు అంత బాధలోకూడ కాంతి చిరునవ్వు నవ్వకుండా వుండలేక పోతుంది)

కాం: (చిరునవ్వును అణుచుకుని గంభీరంగా) అవును! మీ ముద్దు చెల్లెలును అమ్మడానికి మీ నాన్నగారి ఆత్మగౌరవము అడ్డు తగులుతుందట?! అంతరాత్మ అటకాయిస్తుందట!

రా, ర: (అర్థంగాక ఆశ్చర్యంతో) మా ముద్దు చెల్లెలా?

కాం: అవును!

ర: అమ్మా! నువ్వు చాలా వింతగా మాటాడుతున్నావు! మాకు తెలీకుండా వున్న సంగతి మాకు తెలియదే?! అంతా అయోమయంగా వుంది!

# ★ పడుపుకూడు ★

రా: (ఆశ్చర్యంతో) నాకూ అంతే నమ్మ!

కాం: (గంభీరంగా) అవున్నాయనా! అందరికీ ఆశ్చర్యంగానే వుంటుంది. కాని ఆమె మరెవ్వరో కాదు! ఆమె మీ నాన్నగారి మానసపుత్రిక! ఆయన హృదయంలో నుండి ఆయన మనోంతర్గత భావాలలో నుండి, ఆయన కలంలోనుండి అక్షరాల రూపంలో తెల్ల కాగితాలమీద సృష్టింపబడిన 'కవితాకన్య!' ఆయన ముద్దుల తనయ! మీ గారాబు చెల్లెలు!

ర, రా }: (ఆశ్చర్యంగా) కవితాకన్యా!

కాం: అవును. కవితాకన్య! మీ నాన్నగారు మక్కువతో, మమకారంతో పెంచుకుంటున్న కవితాకన్యను తుచ్ఛమై, హేయమై, నశ్వరమై, పాప పంకిలమైన ధనంకోసం ఇతరులకు అమ్మగుట. అమ్మి ఆత్మగౌరవానికి మచ్చ తెచ్చుకొనుట. అంతరాత్మను చంపుకొనుట. మానవత్వం కోలుపోవుట. తన గారాబుపట్టి హృదయంలేని ఆ పిసినారుల కబంధహస్తాలలో నలిగిపోవడానికి ఆయన సుతరామూ ఇష్టపడరట!

ర: (నిట్టూర్చి) అయితే నాన్నగారు ఈ ఛాన్సుకి ఇష్టపడలేదన్నమాట?

కాం: అవును.

రా: (కోపంతో) ఇష్టపడరు! నువ్వు అంతరాత్మను చంపుకుని, ఆత్మగౌరవము ప్రక్కకు పెట్టి పలురిని యాచించి ఆయనకూ మాకూ సరిగా వేళకి బువ్వ అందించాలి! నేను బి.ఏ. అర్థాంతరంగా ఆపుచేసి సరియైన బట్టలు లేక బికారిలాగ తిరుగుతూ ఉద్యోగం కోసం అడ్డమైనవాడినీ పట్టుకుని నానాగడ్డీ కరవాలి! ఆయన తీరగా ఇంట్లో కూర్చుని పనికిరాని వ్రాతలు వ్రాస్తూ, అక్కరకురాని కవితలల్లుతూ, వేళకు భోంచేస్తూ హాయిగా వుంటాడు! అంతేనా? (ఆవేశంతో) సహించను! ఈ అన్యాయం ముమ్మాటికీ సహించను! (కుర్చీలో కూలబడి టేబిల్ మీద రెండు చేతులానించి అరచేతుల్లో ముఖం పెట్టుకుంటాడు)

ర: (అన్నయ్యదగరకుపోయి అతనిభుజం మీద చెయ్యేసి మెల్లిగా) అన్నయ్యా! (కోపంతో ఎఱ్ఱబడ్డ ముఖమెత్తి తమ్ముడ్ని చూస్తాడు రాజు) సహించాలి అన్నయ్యా! సహించితీరాలి! సహించక నువ్వేమి చేసావు చెప్పు? ఎంత చెడ్డా ఆయన మనకు తండ్రి! పూజనీయుడు! (మీదకు చూసి నిట్టూర్చి) ఒకరిని నిందించి లాభమేమిటన్నయ్యా? ఇదంతా మన ఖర్మ! నేనూ ఇంతవరకూ గాలిలో ఎన్నో మేడలు కట్టాను! నాన్నగారు సినిమా కవి అయితే మెల్లిగా ఆయన ప్రాపకంతో సినిమాలో ఛాన్సు సంపాదించి మెల్లిగా పెద్ద యాక్టర్ అయిపోవాలనుకున్నాను. 'సూర్యం' గారు ఇందాక చెప్పిన మాటలు విని పొంగిపోయాను. 'నా కలలు యదార్థాలయ్యే దినాలొచ్చాయి' మన బాధలు తీరే కాలం సమీపించిం'దని ఉప్పొంగిపోయాను. అందుకే ఎంతో ఉత్సాహంతో ఇక్కడికొచ్చాను. కాని ఇక్కడ జరిగింది దానికి పూర్తి వ్యతిరేకము! మానవుడొకటి తలిస్తే దైవము మరోలా నిర్ణయిస్తాడు! ఎవ్వరినని ప్రయోజనమేమిటి? అంతా ఘటన! అయినా నాన్నగారిని మరోసారి అడిగి చూస్తే బాగుంటుందేమో? మనమంతా ఆయనను బ్రతిమాలితే?

కాం: (నిర్వికారంగా) నాయనా! ఎండమావులలో నీరు త్రాగవచ్చు గాని తాబట్టిన కుందేటికి మూడే కాళ్ళనే వార్ని మార్చడం బ్రహ్మతరం కూడా కాదు! ఇదంతా వుట్టి భ్రమ!!

['ఎందుకు గాదు? తప్పకుండా అవుతుంది!' అంటూ శర్మ ఎడమవైపునుండి ప్రవేశించి ముగ్గురినీ చూస్తాడు ఆశ్చర్యంగా. శాక్ షర్ట్, ఖద్దరు పంచె, మీదకదువ్విన క్రాపు' ఇది అతని ఆకారం. చేతిలో ఒక పేపరుంటుంది. ముగ్గురిని చూసి చిరునవ్వు నవ్వి]

శర్మ: ఎందుకు గాదూ? తప్పకుండా అవుతుంది! మానవుడు తల్చుకుంటే సాధ్యం కాని కార్యం ప్రపంచంలో లేదు. నా సంగతి చూడండి! ఒక్క క్లూ అయినా రైటు చెయ్యలేననుకున్న వాడ్ని పట్టుదలతో ప్రయత్నించి 'వన్ ఎర్రర్' ప్రైజ్ సంపాదించాను! (రమణను చూసి) ఏమోయి రమణా! నస పోసిన పిట్టలాగా వాగే నువ్వు బెల్లంకొట్టిన రాయిలాగ నుల్చున్నావు? (వదినవంక తిరిగి) వదినా! అన్నట్టు అన్నయ్యేడి?

కాం: ఏమో? ఎవరికి తెలుసు?

శ: (ఆశ్చర్యపోయి ఒక్కసారి అందరిని కలయజూసి) మీరంతా ఈ రోజు, ఈ శుభదినం నాకు ఎంతో ఆనందంగా వుషారుగా, వులాసంగా వుత్సాహంగా వుండవలసింది! కాని ఏంచేతో మీ ముఖాల్లో కళాకాంతులు లేక మహోన్నతారణ్యమధ్యంలోని శిథిలమైన శివాలయంలో పూజాపునస్కారములు లేక కళలుదక్కిన విగ్రహాల్లా వున్నారేం?

రా: (కోపంతో) ఈ రోజు మనపాలిటి శుభదినం గాదు. మనపాలిటి 'తద్దినం'!

శ: (ఉలిక్కిపడి) హరహరా! పాపము శమించుగాక! తద్దినం! ఇటువంటి అపూర్వదినం తద్దినమా! ఇంతవరకూ ఎన్నడూ ఏ ఒక్క ప్రయిజూ రాని నాకు వన్ ఎర్రర్ ప్రయిజొచ్చింది ఈ దినాన్నేగదా? అన్నయ్యను ఎవరో ప్రొడ్యూసర్ తన సినిమాకు మాటలు పాటలు వ్రాయడానికి బుక్ చేసుకోడానికి అంగీకరించిన శుభదినం ఇదేగదా? అదృష్టమంటే అట్లా ఒక్కసారి కలసి రావాలి! ఇంక ఈనాటికి మనమీద గ్రహాలన్నిటికి అనుగ్రహం గల్గింది! అంతా భగవల్లీల!

కాం: (కోపంతో) అవును! మీ అన్నయ్య కంట్రాక్టు వ్రాసుకుని డబ్బు గడించడం, నీకు పజిల్ లో ఫస్టు ప్రయిజొచ్చి మన కష్టాలు గట్టెక్కి అప్పులన్నీ తీరడం రెండూ ఒక్కనాడే!

శ: (ఆశ్చర్యపడి) అదేమిటొదినా అట్లా మాట్లాడతావు? నాకు పజిల్ లో ఫస్టు ప్రయిజ్ మాటెట్లాగున్నా అన్నయ్యను తన పిక్చరుకు మాటలు పాటలు వ్రాయడానికి ఎవరో ప్రొడ్యూసర్ బుక్ చేసుకుని అయిదువేల రూపాయిలకు కంట్రాక్టు వ్రాసుకోడానికి అంగీకరించాడని 'సూర్యం' గారన్నారే?!

కాం: అవును. సూర్యం గారూ అన్నారు; ప్రొడ్యూసరు ఒప్పుకున్నాడు. కాని మీ అన్నయ్యగారే ఆయన ముద్దుల కూతురుమీద తనకు గల ప్రేమవల్ల, మమకారంవల్ల ఎడబాటుకి సహించలేక దరిచేరిన సిరిని తిరస్కరించారు!

శ: (ఆశ్చర్యంగా) ముద్దులకూతురా?

కాం: అవును! (రమణవంక రాజువంక ఆశ్చర్యంగా చూస్తాడు శర్మ.)

ర: (బాబాయ్ ని చూసి) నిజంగా బాబాయ్! అమ్మ అబద్ధమాడుతుందా!

కాం: అంత అర్థం కాకపోతే అన్నయ్యనే అడుగు ఆయనొచ్చాక.

శ (నిస్పృహగా) ఏమిటో వదినా నాకేమీ తలాతోకా అందడంలేదు.

ర: (చిరునవ్వు నవ్వి శర్మనుచూసి గంభీరంగా) ఇంకా పోల్చలేదూ? ఆమె ఎవ్వరో గాదు! మీ అన్నయ్యగారి మానసపుత్రిక! మక్కువతో పెంచి పెద్దచేసిన కవితాకన్య. ఆయన ఇవతలవాళ్ళు ఎంత బాధపడుతున్నా, ఇవతలవాళ్ళు తమ అంతరాత్మలను చంపుకుని ఆత్మగౌరవం మంటగలుపుకుని ఎన్ని కార్యాలైనా చేసి తనకు వేళకు బువ్వ పెడుతుంటే, తానుమాత్రం కూర్చుని తన కవితాకన్యను మక్కువతో చూసుకుంటూ కాలం గడుపుతాడు. ఆమెను అమ్ముకోవడము తన ఆత్మగౌరవానికి భంగకరంట! పసుపుకూడు తినేకన్నా గవర్నమెంటుని బంజర్లడిగి దున్నుకుని బ్రతుకుతాడుట! కట్టుకున్న పెండ్లాం, కన్నబిడ్డలు ఏమైనా సరేతనూ, తన కవితాకన్య చెక్కు చెదరకూడదట.

# ★ పడుపు కూడు ★

శ : (నిరాశతో) అయితే అన్నయ్య సినీ ఛాన్సు తిరస్కరించాడన్నమాట ?!

రా : ఆ మాట వేరే చెప్పాలాబాబాయ్?

శ : (వదినవంక చూసి) అయినా ఇంకా నేను నమ్మలేకుండా వున్నానొదినా!

ర : మతిలేనివాళ్ళు చేసే పనులు మతున్న వాళ్ళు ఎట్లా నమ్ముతారు బాబాయ్ ?

శ : (విచారంగా) అన్నయ్య సినీమా ఛాన్సు స్వీకరించి తన పేరును ఇప్పటికైనా నల్గురికీ చాటుతాడనుకున్నాను! తన కీర్తి చంద్రికలను తన గదిలోనే, నాలుగోడల మధ్య బంధించక ప్రపంచమంతా ప్రసరింప చేస్తాడనుకున్నాను. ఇకనుంచి అయినా మనిషిగా గర్వంగా తిరుగుతాడనుకున్నాను. అవన్నీ ఎండమావులలో నీళ్లయ్యాయా! ఫలించని స్వప్నాలా ? గాలిలో మేడలా ?

ర : అవురాలా!

శ : (విచారావేశంతో) అన్నయ్య పుష్కలంగా రెండుచేతులా డబ్బు గడిస్తాడనుకున్నాను. వదినకూ, మీకూ, నాకూ ఇక కష్టాలు గట్టెక్కి సుఖిస్తామనుకున్నాను. బ్యూక్ కారు, బ్యాంకు అకౌంటు, రేడియో, టెలిఫోను, పెద్ద మేడ, పెద్ద పేరూ అంటూ ఏవేవో ఊహించుకున్నాను. అవన్నీ అందని ద్రాక్షపండ్లయ్యాయా ?

ర : నిస్సందేహంగా!

శ : (విచారంగా) ఊహించుకోనక పోయినా బాధుండదుగాని ఊహించుకొని ఆశాభంగం పొందినపుడు మనస్సెంత బాధపడుతుందో ఎవ్వడికైనా వర్ణింప తరమా ? (మీదకు చూసి) హే, భగవాన్! ఇక ఈ శర్మగాడి, ఈ మా అన్నయ్య వదినా పిల్లలగతి ఇంతేనా ? ఈ కష్టాలు గట్టెక్కే దారిలేదా? (అని రెండుచేతులతో తలపట్టుకుంటాడు)

రా : (కుర్చీమీదనుండి లేచి శర్మను సమీపించి భుజంతట్టి) బాబాయ్! నువ్వు పిచ్చివాడివి! నువ్వే ఇట్లా కలవరపోతే ఎట్లా? ఎట్లా జరుగవలసివుంటే అట్లా జరుగుతుంది. విధివ్రాత తప్పించ మనవశంగాదు గదా ?

ర : అవునుబాబాయ్! భగవంతునిముందు మనమేపాటి ? 'మేన్ ప్రపోజెస్, గాడ్ డిస్పోజెస్' అని ఇంగ్లీషులో సామెత! నా సంగతి తీసుకో! నేను మాత్రం ఎన్ని వూహించుకోలేదు? 'ఇంటర్మీడియెట్' పూర్తిచేద్దామనుకుంటాను. కాని ఎన్నిసార్లు ప్రయత్నించినా ఏదో ఒక పార్టులో ఒకటో రెండో మార్కులు కొరవ వచ్చి అది పూర్తికాదు. ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, రాజ్ కపూర్, దిలీప్‌కుమార్, అశోక్ కుమార్ లాగా పెద్ద సినీ యాక్టర్నయిపోయి వెండితెరమీద నా ప్రతిరూపం చూసుకోందామని చిన్నప్పటినుండి కలలుగంటున్నాను. ఉవ్విళ్లూరుతున్నాను. మొన్న నాన్నగారికి సినీకవి ఛాన్సు తగులుందనగానే నా స్వప్నాలు సత్యాలయ్యే శుభఘడియలు సమీపించాయని ఎంతో ఆనందించాను. 'వాల్ పోస్టర్ల'మీద తారాగణం పేర్లలో ఈ రమణగాడి పేరు కూడ చేర్చబడుతుందని పొంగిపోయాను. కాని వజ్రాఘాతంవంటి ఆ మాటలుఅమ్మనోటివెంటవెలువడగానే నేను పడిన బాధ, నా హృదయంలో ఆవేదన చెప్పలేను. ఆ నాగాలి మేడలు కూలిపోయాయి! నా కలలన్నీ కల్లలయాయి! ఆశాసౌధాలు పునాదులతో నేలమట్టమయ్యాయి! అమృతభాండము నోటికందినట్లేఅంది ఆకాశంలో కెగిరిపోతే ఎట్లా వుందో అట్లా వుంది నా మనస్సు! అంతా దైవోపహతులం! 'బోర్ దైవోపహతుండు బోవుకడకే బోవుంగదా ఆపదల్'! అంతా విధిలీల!

రా: అవును! దైవోపహతులమే! (కోపంతో) పరిస్థితుల నెదుర్కోలేని పిరికిపందలు మాట్లాడే వ్యర్థప్రలాపాలు! మనలో చేవలేక సామర్థ్యం నశించి పరిస్థితులను తట్టుకొనే శక్తిలేక బాధతో యేడ్చే పిరికిపందలు మాట్లాడుతారు - దైవము, పుణ్యము, పాపము, పూర్వజన్మసంచితమూ అని. మీరంతా పిరికిపందలు! ఆ నిరంకుశుని, దుర్మార్గుని తండ్రి......

శాం: (బిగరగా) నోర్ముయి రాజా! ఎంత చెడినా ఆయన నీకు తండ్రి! నువ్వు ఆయనకు కొడుకువి! మాతృదేవోభవా! పితృదేవోభవ!' అంటున్నాయి శాస్త్రాలు!

శ: (సానునయంగా) అవునురా రాజా! ఆవేశం తగ్గించుకో! అంత వుద్రేకంకూడదు! వదిన వన్నట్లు ఆయన ఎంత దుర్మార్గుడయినా నీకు తండ్రి! పూజనీయుడు! ఏదో మన కాలం ఖర్మం కలసిరాక మనగతిట్లాగయింది! ఇంట్లో అందరమూ బాధపడుతున్నవాళ్ళమే! నీ ఒక్కడివే గాదు. నా సంగతి చూడు! ఉద్యోగం పోయింది. డబ్బు లేదు. పజిల్సన్నీ విడుస్తున్నాయి! అన్నయ్యకు ప్రొవ్యూసర్ డబ్బు ఇచ్చివుంటాడు, ఒక ఫోరిన్ రుపీస్ అడిగి డర్బీ స్వీపు టిక్కెట్ కొందామని ఎంతో ఉబలాటపడ్డాను. అదిగాక 'ఈసారి నీకు ప్రయిజు ఖాయంరా శర్మా' అని ఏదో అదృశ్యశక్తి ప్రోత్సహిస్తున్నది. ఇక్కడ పరిస్థితి చూస్తే అంతా తల్లాపిదా అయింది. అంచనాలన్నీ తారుమారయాయి! ఏం చేస్తాం? ఓర్పుకోవాలి! 'తమకవచం' అన్నాయి శాస్త్రాలు. (వదిన వంక చూసి) వదినా, ఆయనకు మళ్ళీ చెప్పి చూశారా? ఏమో?! ఆయన తన కవితా కన్యను......

రా : (కోపంతో) కవితాకన్య! కవితా కన్య గాదది! పిశాచకన్య! ఆ దుర్మార్గురాలే మనకీ గతికి తెచ్చింది. ఆ దుర్మార్గురాలిని, ఆ 'శూర్పణఖ'ను ఈనాడే నేను సర్వనాశనం చేస్తాను. మూడు పెట్టెలనిండా మురుగుతున్నాయి చెత్త రచనలు! ఎందుకూ పనికిరాని దమ్మిడీకి మారని తుక్కు రచనలు!

[కరుణానిధి ప్రవేశిస్తాడు తొందరగా. ముఖం కోపంతో జేవురించి వుంటుంది.]

క : అవును! అది మీ పాలిటి రాక్షసి! నా కవితాకన్య మీ అందరి పాలిటి రాక్షసి! నేను సినీమాలో చేరిపోయి, నా గారాబు పట్టి నమ్ముకొని మీకు పుష్కలంగా డబ్బు, కడుపునిండా తిండి ఇస్తుంటే అది మీ పాలిటి కల్పవృక్షము! ఛీ! ఏం మనుష్యులు? తిండానికే బతుకుతున్న కుచ్ఛులు!! మీరంతా ఇంట్లో వుండి నా వెనుక నాకే గోతులు త్రవ్వే పరమనీచులు! పయోముఖ విషకుంభాలు. మీ నిజ స్వరూపాలు నేటికి తెలిశాయి. మీరంతా నా మీద కుట్ర పన్నుతున్నారు (శాంతను చూసి) దీనికంతా మూలకారణం నువ్వు! వారిలో విషబీజాలు నాటింది నువ్వు! నామీద, నా గారాబుపట్టిమీద కక్ష కట్టమని ప్రోత్సహించింది నీవు! మీ రెందరు కలసినా నన్నూ, నా కవితా కన్యనూ వేరు చేయలేరు. ఇప్పటికీ కాదు! ఎప్పటికీను!

ర : (కంగారుగా) నాన్నా!

క నువ్వు నోర్ముయ్యరా!

రా : (కోపంతో) అవును! అందరం నోర్మూసుకుంటాము. అందరం బాధలు పడుతుంటాము. నువ్వు మాత్రము వేళకు భోంచేస్తూ నువ్వూ నీ కవితాకన్యతో సుఖంగా కాలం గడుపుతానంటే సరిగాదు. నీ మూర్ఖపు పట్టుదలకు ఎన్ని జీవాలు ఆలో లక్షణా అని ఏడుస్తున్నాయో? 'ఒక్కడికోసం అందరూ, అందరికోసం ఒకడూ' అన్నాయి శాస్త్రాలు.

క : (ఆవేశంతో) మీయీ కష్టాలన్నిటికీ మూలకారణం నేనూ, నా కవితాకన్య! రాజుగాడికి ఉద్యోగం దొరక్క బాధ పడానికి మూలకారణం నా కవితాకన్య! రమణగాడు 'ఇంటర్' తప్పడానికి మూల కారణం నా కవితాకన్య! శర్మగాడి వుద్యోగం పోవడానికీ, శర్మగాడికి పజిల్సు కట్టడానికి డబ్బు

# ★ పడుపకూడదు ★

లేకపోవడానికి మూలకారణం నా ముద్దుల పట్టిగదూ! కాంతిపు సంసారం నడపడానికి డబ్బు లేకపోవడానికి మూలకారణం నా అనంగుతనయేగదూ? ఇంతెందుకు ఈ ఇంట్లో ప్రతిఒక్కరి బాధకు, కష్టానికి మూలకారణం నా ముద్దులతనయ! మీరంతా నీచులు! మీలో అసమర్థతను కప్పివుచ్చుకోడానికి పాపములన్నీ సాకులుగా దొరికాయి. మీరు నాకు బంధువులుగారు! నాపాలిటియములు! రాబందులు! గ్రద్దలు! నారక్తంతో, నా ముద్దులతనయ శరీరంతో డబ్బు గడించి మీ పొట్ట నింపుకోందామని చూసే కుత్సితులు! ఉద్యోగం సంపాదించుకోలేని వాజమ్మలు! పైగా ప్రేలాపనలు కూడాను.

రా:-(కోపంగా) నువ్వు చేసి వుద్ధరించావుగా!

ర:-అన్నయ్యా! ఇంక ఊరుకో. మన మెంత చెప్పినా ఆయన అంతే! మాటకు మాటకు అనుకోడంవల్ల నలుగురికీ తెలిసి నవ్వుల పాలవడంతప్ప ప్రయోజనం శూన్యం. ఆ భగవంతుడెట్లా వ్రాసే అట్లాగవుతుంది.

శ:-(ఒక్క నిట్టూర్పువిడిచి) అన్నయ్యా. వాళ్లింకా చిన్నవాళ్ళు. ఆవేశంలో ఏదో అనేశారు. కొడుకులు తెలియక తప్పుచేస్తే నువ్వూ అట్లా కోపగించుకోవడం బాగులేదు. వారితరఫున నిన్ను నేను క్షమాపణ వేడుకుంటున్నాను.

[కరుణానిధి శర్మముఖంలోకి నిరిప్తంగా చూస్తాడు. భారంగా నిట్టూర్పు విడుస్తాడు. రాజు కోపంగా శర్మని, కరుణానిధిని చూస్తాడు. రమణ ఏదో ఆలోచిస్తూ పచారు చేస్తుంటాడు. కాంతి వీరందరిని ఒక్కసారి కలయజూసి వుడివైపు నిష్క్రమిస్తుంది.]

శ:-అన్నయ్యా! (కరుణానిధి తలపైకెత్తి శర్మని కుతూహలంతో చూస్తాడు. అతని ముఖంలో ఇందాకటి కోపచిహ్నాలు మాయమయి ప్రశాంతంగా వుంటుంది) నువ్వు చాలా తొందరపడావన్నయ్యా!

క:-(ఆశ్చర్యంగా) ఏ విషయంలో?

శ: (మెల్లిగా) ఆ సినిమావ్యవహారంలో.

(కరుణానిధి ముఖకవళికలు మారుతాయి).

శ: (కోపంగా) అంటే నీవుదేశ్యం?

శ: (భయంగా, కంగారుగా) నువ్వు కోపగించుకుంటానంటే నేనేం చెప్పలేనుగాని నువ్వే జాగ్రత్తగా ఆలోచించు! నీకూ హృదయంవుంది. వ్యక్తిత్వముంది. ఒక్కసారి జరిగిన విషయాలు సింహావలోకనము చేసుకుని ఆలోచించు. సాకల్యంగా ఈ విషయంలో ఎవ్వరినైనా అడుగు. నీవు చేసినదానిని సమర్థిస్తారేమో?

క: (గంభీరంగా) ఇతరుల ఆలోచనలతో, సలహాలతో నాకు ప్రమేయంలేదు. ఇతరుల భావాలను అనుకరించే 'పరభావోపజీవి'ని గాను. నా మనస్సుకు నచ్చిన నిర్ణయాలు చెయ్యడానికి నాకు సంపూర్ణ అధికారముంది. ఆ అధికారమునెవ్వరూ కాదనలేరు. కాదన్నవారిని క్షమించే సహనం నాలో లేను. నాచే నాకలంద్వారా సృష్టించబడిన సాహిత్యసంపద నాకు తనయవంటిది. హేయమైన ధనంకోసం నాతనయను పరుల కమ్ముకోలేను. ఎవ్వరేమనుకున్నా, ఎన్ని అవాంతరాలొచ్చినా కష్టాలు ఎదురైనా నా అంతరాత్మకు విరుద్ధంగా మాత్రం నడవలేను.

శ: (ఆవేశంలో) అయితే రాజాధిరాజుల మన్ననలంది వారి గౌరవమర్యాదలు పొంది వారిచే కనకాభిషేకాలు చేయించుకుని


టెలిఫోన్ నెం. 59

తంతి విలాసం "అలంకార్"

## అలంకార్ జ్యూయలరీ

ప్రొ॥ శేట్ జవాన్‌మల్ గుణేశమల్ అండ్ కో.

నెల్లూరు (ఆంధ్ర ప్రదేశ్)

★

ఆధునిక పద్ధతులతో ఆభరణములను నిర్మించుటలో యిరువది సంవత్సరముల అనుభవము సంపాదించి మీ మన్ననలను పొంది అభివృద్ధి గాంచుచున్న వ్యాపార సంస్థ

★

సంక్రాంతి పండుగ సందర్భమున మా మిత్రులకు ఖాతాదారులకు మా అభివందనములు.



## తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమేకాకుండా యీ వ్యాధి, తన బంధంలో చిక్కినవారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము తొడల్లో తిమ్మిరి నరముల బలహీనతలో యీ వ్యాధి పొడచూపును పైలక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధిక దాహం, ఆకలి, గొంతు నోరుయెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు కీళ్లనొప్పులు, కంటిపొరలు క్షయ గడ్డలు, రాచపుండ్లు యిట్టి భయంకరబాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌థారమ్" మాత్రలు వాడి, అనేకవేలమంది తమ బాధల నుండి నివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ థారమ్" శాస్త్రీయపద్ధతులమీద. ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. పలుమారుమూత్రవిసర్జనచేయు అవసరము 2లేక3 రోజులలోనే మీకు చాలాభాగం నివారణగును. కొద్దిరోజుల లోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ థారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును దీనికి ప్రత్యేకపథ్యం లేదు. నిరాహారముతోనుండ వవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటె యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములుగల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును. ధర 50 మాత్రల సీసా రు. 6 75. ప్యాకింగు పోష్టేజి ఉచితము. లభించుస్థలము: Venus Research Laboratory (A. P. W. S.) P. O. Box No. 587, Calcutta.

అతులితైశ్వర్య సంపన్నులై భోగభాగ్యాల తులతూగి తమ యశశ్చంద్రికలను, వాటితో పాటు తమను పోషించిన రాజచంద్రుల కీర్తి చంద్రికలనుగూడా ప్రపంచంలో అమరత్వం సంపాదించిపెట్టిన ఆనాటి ఆ మహామహులైన కవీశ్వరులంతా తమ అంతరాత్మను చంపుకుని, తమ కవితాకన్యలను ధనంకోసం అమ్ముకున్న అల్పులేనా అన్నయ్యా?

క: అతురాలా. తన కవితా కన్యను ధనంకోసము అమ్ముకొన్న ప్రతీవాడూ వాడెంత గొప్పవాడైనాసరే, అల్పుడే. వారంతా నాకాలిగోటికి పోలరు. వాళ్ళు నీచత్వానికి పాల్పడ్డారని నన్ను కూడా అపని చెయ్యమంటారా? (కోపంతో) బోధపడిందిరా మా వుద్దేశ్యం! మీరంతా నీచులు! జలగలు! పాపతిపంకోరే లుచ్ఛాలు! నేను నైతిక విలువలు గోలుపోవాలని మీరంత ఎదురు చూస్తున్నారు. నా కవితా కన్య, నేనూ అమ్ముడుపోయి అధఃపతనం చెంది నలుగిలో నవ్వులపాలయితే మీకందరికీ కండ్లార చూసి ఆనందించాలని వుంది. ప్రాణంపోసే పీక్కు తిందామని జీవన్మృతసంధ్యలో కొట్టుకుంటున్న గొంగిచుటూ ఎగురుతూ ఎదురు చూసే రాబందులు మీరు! రాక్షసులు! పిశాచాలు! ఈ ఇంట్లో ఒక్క క్షణం వుండను. ఈ నరకంనుండి బెటపడి కాస్త విశ్రాంతి తీసుకుంటాను. (కుడివైపు నిష్క్రమిస్తాడు)

ర: అబ్బ! ఏంమనిషి రా బాబూ? (నిట్టూరుస్తాడు)

(కాంత తిరిగి కుడివైపునుండి ప్రవేశిస్తుంది. ముగ్గురిని చూసి నిట్టూర్పు విడుస్తుంది)

కాం: ఏంకర్మ! విన్నావా? ఆయన ధోరణి ఆకళింపు చేసుకున్నావా? ఆయన మనమాట వినరు. ఆయనకు నోచదు తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళంటారు. ఆయనకు ఇతరుల బాధలు అవసరము అర్థం చేసుకోరు. చేసుకోడానికి ప్రయత్నించరు కూడా. ఆమనిషితత్వమే అంత!

క: (ఒక్క నిట్టూర్పు విడిచి) అవును వదినా! నువ్వు చెప్పింది అక్షరాలా నిజం! అన్నయ్యకు నచ్చచెప్పుదామని ఎంతో ప్రయత్నించాను. కాని నామాటలు చెవిటి వాడి చెవిలో శంఖారావంమాదిరైపోయాయి.

కాం: నాకు తెలుసు. ఆయనకు నిజము తెలిసే నేనుగూడా ఏమీ అనక వూరుకొన్నాను. ప్రయోజనమంటూవుంటే ఏమైనా చెయ్యొచ్చు? అందుకే మనమిలా ఈకష్టాలు కలకాలం అనుభవించాలని భగవంతుడు రాశాడనుకుని భారం అంతా పరమాత్మమీదుంచి శవిల్లా కాలంగడుపుతున్నాను. అంతా మనఖర్మ! (నిష్క్రమణ)

(కిరాణాషాపు యజమాని ఎడమనుండి ప్రవేశం. పంచె, బనీను, మెడలో బంగారు గొలుసు. ఇదీ అతని ఆకారం. ముగ్గురిని చూస్తాడు)

క: ఎవరయ్యా నువ్వు?

కి: నేను బాబూ! కిరాణా షావుకారును.

క: ఏం ఎందుకొచ్చావు?

రా: ఇంకెందుకు బాబాయ్? బాకీ వసూలుకై ఉంటుంది


కి: (నవ్వి) అవును బాబూ!

రా: (విసుగా) మా నాన్నను వెళ్ళిఅడగవయ్యా! ఆయన ఇంటికి పెద్ద!

కి: (కోపంగా) అప్పుపుచ్చుకున్న వాడివి నీకంత విసుగైతే అప్పిచ్చి నీయింటిచుటూ ముప్పొద్దులా తిరిగే మాకెంత విసుగేసుందయ్యా? ఏటయ్యా సంగులూ? 'ఊరుకుంటుంటే వుసెత కుద్దుతున్నదట. మహా మొనగాడిలా మాటాడుతున్నావు? మీ నాన్న దగ్గరకెళ్తే ఇంట్లో అడగమంటాడు. ఇంటికొస్తే మా నాన్న నడగమంటారూ? అంతా నాటకంలావుందే యవ్వారం! నాదగ్గర పనికిరావు నాటకాలు.

రా: ఏరా ఫూల్! యవ్వారంగివ్వారం అంటున్నావు? నోటికొచ్చినట్లు వాగుతున్నావు? వూరుకుంటే వ్యవహారం కృతిమించిరాగాన పడుతున్నది

కి: ఏటాయ్యా? ఏటసేస్తావయ్యా? అంత పౌరుషం వున్నోడివి పారేయ్యవయ్యా డబ్బు! డబ్బుపారేస్తే నీగుమ్మంకాడ ఎందుకు కూర్చుంటాము?



శాం: (లోనుండి వచ్చి సెట్టిని చూసి) శెట్టీ! కొంచెం శాంతించు! ఇవ్వాళున్నూ ఎట్లాగూ ఆగావు. ఇంకో పదిరోజులు ఆగు. వాడితో ఏమిటి? వచ్చాడు వాడికేం తెలీదు.

శే: ఇంకెన్నాళ్ళాగమంటావమ్మా? ఇప్పటికి నాలుగ్నెల్లు అయింది. ఇంత దాకా అతీ గతీ లేదు. ఇస్తారా ఇస్తామనండి. లేదూ, మేమివ్వలేమనండి! ధర్మం చేశాననుకోని వదిలేసుకుంటాను.

రా: (కోపంగా) మర్యాదగా మాటలు రానీ! ధర్మం చేసాడుట ధర్మం!

శే: ఏటయ్యా? మర్యాదా అంటున్నావు? ఇదే నామర్యాద! ఇవ్వాళిస్తాము, రేపిస్తామని త్రిప్పటమేనా మర్యాదా? పైగా తెగ బారెడు కోపం!

శాం: (సానునయంగా) సెట్టీ! వాడితో ఏమిటి? చిన్నకుఱ్ఱవాడు. నీకుమాత్రం మా పరిస్థితులు తెలియని వేమిటి చెప్పు. ఇన్నాళ్లాగినవాడివి ఇంకా పదిరోజులాగలేవు?

శే: (కొంచెం తగి మెల్లిగా) సర్లేఅమ్మా! అట్లానే కానియ్యండి! మళ్ళీ మంగళవారం నాడు వస్తాను. ఆ నాటికి డబ్బు అణా పైసలతో చెల్లు పెట్టాలమ్మో య్.

శాం:-(అల్లాగే! మళ్ళీ కేక వినిపిస్తుంది లోనుండి)

శాం:-(కంగారుగా) నేను ఊళ్ళో లేనని చెప్పండి! ఇంకా రెండు మూడు రోజులదాకా రానని చెప్పండి! ఆ పాలవాడు కర్కోటకుడు (గబగబా కుడివైపు నిష్క్రమణ.)

(ఎడమవైపునుండి పాలవాడు ప్రవేశిస్తాడు. పాగా, మోకాళ్ళమీదికి పంచె, బనీను.)

పా: బాబూ?

శే: ఎవరయ్యా?

పా:- నేను బాబూ! పాలు పోసేవాడిని! అప్పలస్వామిని.

శే:-ఎందుకూ?

పా:-(నవ్వి) ఎందుకేమిటి బాబూ? బాకీ బనూలుకోసం! అమ్మగారితో చెప్పండి నానొచ్చినటు.

ర:-మా అమ్మ వుదయం ఎనిమిది గంటల బస్సులో మామయ్యగారింటికి శ్రీకాకుళం వెళ్ళింది. డబ్బుకోసమే లే. రెండు మూడు రోజుల్లో వస్తుంది. (పాలవాడు ఇంట్లోకి అనుమానంగా చూసాడు.)

రా:(కొంచెం కోపంగా) ఏం అంత అనుమానంగా వుందా? మాకేం అంత అబదం ఆడవలసిన గతిరాలేదు. అనుమానంగావుంటే ఇంట్లోకెళ్ళి చూసుకో.

పా:-(నిట్టూర్పు) ఊ! సరే! బుధవారం వాడొస్తా! ఈసారి తాడోపేడో తేల్చేస్తా! (నిష్క్రమిసాడు.)

శాం:-(కుడివైపునుండి ప్రవేశించి) అమ్మయ్య! గండం గడిచింది. (విచారంతో) ఇదంతా నా ఖర్మ! ఎంత ఏడిస్తేమాత్రం లాభమేముంది? అంతా దొంగ బ్రతుకయిపోయింది.

శే: ఊరుకోవదినా! అంత బెంబేలుపడిపోతే ఎటా? కష్టాలు కలకాలం ఉండవు! ఎప్పుడూ చీకటి రాత్రిళ్ళే వుంటాయా?

శాం: (నిరాశతో) యెక్కడా దారీ తెన్నూ కనబడటంలేదు భగవాన్! ఏం చేస్తావో? (నిష్క్రమిస్తుంది కుడివైపు).

రా: ఛీ! ఏం జన్మ? పాడు మానవులు! పాడు భగవంతుడు! పాడు ప్రపంచము! వున్నవాడికి అక్కరేదంటున్న కొలది నోట్లో కుక్కుతారు. లేనివాడికి కావాలన్నా మొండి చెయ్యే చూపిస్తారు.

ర: అంత నిరాశపడకురా అన్నయ్యా! బాబా యన్నట్టు సదా చీకటి రాత్రులే ఉండవు! పెద్దవాడివి! ధైర్యంగా వుండాల్సింది పోయి అధైర్యపడితే ఎట్లా? (ఇంతలో 'పోస్ట్' అన్న కేక వినబడుతుంది లోనుండి. శర్మ ఎడమవైపుకి పరుగెత్తి ఒక కవరు చేతో పట్టుకుని తిరిగి ప్రవేశిస్తాడు. దానిని చూసి 'రాజు' కందిస్తాడు. రాజు దానిని చించి లోపల విషయాలు చదువుకుని భారంగా నిట్టూర్చి మిగతా ఇద్దరివంకా చూస్తాడు.)

శే: (కుతూహలంతో) ఏమిట్రా రాజా అది?

రా: (విచారంగా) ఏదయితే నేం? మనకు అందరానిది.

ర: (ఆశ్చర్యంతో) అంటే?

రా: మన గ్రహచారం బాగుండనప్పుడే అన్నీ తటస్థపడతాయి.

శే: (ఆత్రుతగా) అంటే నీ వుద్దేశ్యం ఏమిట్రా? అసలు విషయమేమిటో చెప్పకుండా అట్లా నిట్టూరుస్తావేం?

రా: (విచారంగా) విశాఖపట్నంనుండి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజివాడు ఇంటర్వ్యూకు రమ్మని వ్రాశాడు.

శే: (సంతోషంతో) హారి! హాడలు కొట్టించావుగదురా? ఓరి వాజమ్మా! సంతోషించవలసిన విషయానికి విచారిస్తావేరా?

రా: (ఆశ్చర్యంతో) ఇది సంతోషించదగ విషయమా బాబాయ్? 'ఈ పూటకి తిండెట్లాగురా భగవంతుడా!' అని సందిగ్ధంలోబడి కొట్టుమిట్టాడే ఈ క్లిష్టసమయంలో ఈ ఇంటర్వ్యూపిలుపు సంతోషించదగ్గదా బాబాయ్? అయిదు పయాపైసలైనా ఇంట్లోలేని సమయంలో విశాఖపట్నం వెళ్లి రావడానికి కనీసపుఖర్చు అయిదు రూపాయలూ ఎక్కడ తేగలను బాబాయ్?

శే: (విచారంగా) గట్టి చిక్కే.

రా: చిక్కూ లేదూ! ఏమీ లేదు! నేను వెళ్లడం మానుకుంటే అన్ని చిక్కులూ తీరిపోతాయి!

ర: (కంగారుగా) వద్దురా అన్నయ్యా! ఆపనిమాత్రం చెయ్యొద్దు. అది చాలా తెలివి తక్కువ. తలయినా తాకట్టుపెట్టి వెళ్ళి పోవలసిందే.

రా: నిర్లిప్తంగా) ఏమో? నాకుమాత్రం సుతరామూ ఇష్టంలేదు. ఎట్లాగో డబ్బు సంపాదించి వెళ్ళామే అనుకో. ఈవుద్యోగం వస్తుందని ఖాయమేమిటి?

ర: ఓరి పిచ్చివాడా! ఇది రాదని మాత్రం ఎట్లా చెప్పగలవు! మనమేం చెప్పగలము? భగవంతుడినయ ఎటాగుందో! ఈ వుద్యోగం నీకే ఎందుకు రాకూడదు? పడితే నేవు తమము నన్నడిగితే.

రా: పడితే బాగానేవుంటుంది. వెళ్లడం ఎట్లాగా అన్నదే ప్రశ్న. ఇంట్లో ఒక్క విలువైన వస్తువైనా లేదాయె పోనీ తాకట్టు పెడదామన్నా వెళ్లాలంటే! (కాసేపు నిశ్శబ్దం. అందరూ దీర్ఘాలోచనలో మునిగిఉంటారు. ఇంతలో సడెన్‌గా రమణముఖం వికసిస్తుంది. ముఖంమీద చిరునవ్వు లాస్యం చేస్తుంది)

ర: (ఆవేశంతో) యురేకా! (ఇదరూ ఆశ్చర్యంగా రమణను చూస్తారు.)

రా }
శే } : (ఆత్రుతతో) ఏమిటిరా?

ర: (ఉత్సాహంతో) అమోఘమైన 'సోర్సు'రా డబ్బుకి!

రా: (ఆత్రుతతో) ఏమిటది?

ర: (ఇద్దరివంక చూసి మెల్లిగా) మీ ఇద్దరూ ఈ విషయం ఎవ్వరితో చెప్పకూడదు. అట్లామాట ఇయ్యండి.

శే: ఓ! అట్లాగే!

రా: ఓ అటాగే!

ర: ఇతరుల కెవరికీ ఈవిషయం తెలియకూడదు. ముఖ్యంగా నాన్నగారికి!

శే: ఓ! అట్లాగే! దానికేం భయంలేదు.

రా: (వుత్సాహంగా) చెను కూడిట్లో!

ర: (ఇటూ అటూ చూసి మెల్లిగా) అదుగో చూశారా? కవితాకన్య! నాన్నగారి గారబుతినయ! అదుగో అక్కడ మూడు పెదకావడి పెట్టెలనిండా మూలుగుతున్న చిత్తు చిత్తు రచనలు! ఆనమం అవి మూడు మణుగులుంటాయి! హీ: ఎంత ముప్పయి రూపాయిలొస్తాయి! వాటి అమ్మిపారేయడమే! పీడ విరగడవుతుంది.

రా: (సంతోషంతో) భేష్! మంచి అయిడియారా! (కోపంతో) చాలా మంచి అయిడియారా తమ్ముడూ! నా హృదయంలో రగులుతున్న దవానలం ఇంక చల్లారుతుందిరా తమ్ముడూ! మనల్ని ఇంత ఏడిపించుకు తింటున్న ఆ కవితా కన్యకు తగిన శాస్తి! (ఆవేశంతో) ఓ కవితా కన్యా! దుర్మార్గురాలా! ఇంక నిన్ను మా నాన్న ఎట్లాగ రక్షిస్తాడో చూస్తాను. తమ్ముడూ! బాబాయ్! మీరు పదండి! ఆలస్యం అమృతం విషం అన్నారు పెద్దలు.

శే: (నింపాదిగా) కొంచెం ఆలోచించి కార్యరంగంలోకి దూకితే బాగుంటుందేమో?

రా: (తొందరగా, కంగారుగా) ఇంకేం ఆలోచనా లేదు! ఇంతకాలం ఈ మొద్దుబుర్రకు ఈ అయిడియా తట్టనే లేదు. పదండి, ఆ దుర్మార్గురాలిమీద పగతీర్చుకుందాము. పదండి (రమణను తోసుకుంటూ కుడివేపు నిష్క్రమిస్తాడు.)

శే: (వారిననుసరిస్తూ) నా మాట కూడా మరవకండిరోయ్! బంపర్ ఆఫర్ అధమం ఒక్క టిక్కెట్ కొన్నా చాలు. ప్రయిజ్ మనదే! (ముగ్గురూ లోపలికిపోతారు.)

## రెండవ రంగము

(రెండు నెలల తర్వాత అదే స్థలము)

రాజు: (చేతిలో ఒక కాగితంతో రంగం మీదకు ఉత్సాహంగా ప్రవేశించి సంతోషంతో) అమ్మోయి! అమ్మా! అమ్మా! (సంతోషం పట్టలేక కుర్చీలో కూర్చుని ఆ కాగితం గుండెలకు హత్తుకుంటుంటాడు.)

కాం: (ప్రవేశించి) ఏం నాయనా! ఎందుకు పిలిచావు?

రా: (సంతోషంతో) ఎందుకేమిటమ్మా! ఈరోజు అపూర్వదినమన్నమాట! ఈరోజు మన జీవితాలలో నిండుపున్నమమ్మా!

కాం: (ఆశ్చర్యంతో) ఏమిటి నాయనా! అసలు సంగతేమిటి?

రా: ఏమిటేమిటమ్మా? ఈనాటితో మన కష్టాలు గట్టెక్కాయి. మన జీవితంలో వసంతాలు ప్రవేశించాయి. ఈనాటినుండి మన యింట్లో అందరిలా కడుపునిండా తిండి, కట్టుకోడానికి మంచిబట్టా కరువుండదమ్మా! మన బాధలన్నీ తీరినట్టేనమ్మా?

కాం: ఏమిట్రా? అసలు సంగతేమిటి?

రా: (సంతోషంతో) ఇంకా అసలు సంగతి అని అడుగుతావేమమ్మా? నువ్వు గ్రహించాలిగాని.

కాం: (విసుగ్గా) నేను పెద్ద ఇంగిషు చదువులు చదువుకోలేదు. అంతటి గ్రహించేశక్తి నాకు లేదు. వేగిరం చెప్పు. అవతల బోలెడు పనులున్నాయి.

రా: (సంతోషంగా) ఈరోజునుండీ ఈ రాజుగాడు ప్రయోజకుడైనాడమ్మా! వీడో పురుషుడయ్యాడమ్మా!


కాం: (ఆశ్చర్యంగా) అయ్యో రాత! ఇన్నాళ్ళూ పురుషుడివి కాక స్త్రీవా? నీకేం పిచ్చెక్కిందా?

రా: (నవ్వి) అది కాదమ్మా! ఇన్నాళ్లూ నేను ఉద్యోగంలేని పురుషుడను. ఈరోజు నుండి పూర్ణపురుషుడను. నాకీ వూళ్లోనే నూటఏభై రూపాయిలమీద వుద్యోగం ఇచ్చారమ్మా!

కాం: చాలా సంతోషం నాయనా! ఇప్పటికయినా ఆ భగవంతుడికి మనమీద దయగల్గింది. చాలా సంతోషము.

రమణ: (ఎడమవేపు నుండి ప్రవేశించి) ఏమిట్రా అన్నయ్యా! ఏమి విశేషాలు! ఏం అమ్మా! ఏం సంగతులు!

కాం: (సంతోషంతో) సంగతులని అడుగుతావేరా నాయనా! మీ అన్నయ్య



సింహాచల నరసింహస్వామి ఆలయం

# పడుపు కూడు

ఉద్యోగమొచ్చింది మనవూళ్ళోనే. నూటయాభై జీతంట!

ర: (ఆశ్చర్యంగా) నిజంగారా అన్నయ్యా? మొన్నను వెళ్లిన ఇంటర్వ్యూకి తాలూకే!

రా: (గర్వంగా) అవును.

ర: (సంతోషంగా) కంగ్రాచ్యులేషన్స్ రా! ఆ రోజే నేను చెప్పలే!

(కరుణానిధి ఎదురునుండి ప్రవేశించి అందరినీ కలయ చూస్తాడు.)

రా: (ఎదురేగి దండం పెట్టి) నాన్నా! నా ఉద్యోగమొచ్చింది నాన్నా! ఈ వూళ్ళోనే! నూటయాభై జీతం. ఇదుగో ఇపుడే పంపించారు!

క: (చిన్న చిరునవ్వునవ్వి) చాలా మంచిదిరా నాయనా! అంతా పరమాత్ముడి దయ! (కుడివేపునుండి శర్మ గబగబా ప్రవేశిస్తాడు. చేతిలో కవరుంటుంది. అది పట్టుకుని చూస్తూ సంతోషంతో వణుకుతూ చూసి)

శ: (కరుణానిధిని సమీపించి) ఇన్నాళ్ళకి నా స్వప్నఫలాలు నిజములయినాయి! బంపర్ ఆఫర్ ఫస్ట్ ప్రయిజ్! అన్నయ్యా! చాలా అదృష్టవంతుడివిరా. నువ్వు కాదు. అందరికన్నా మా వదిన అదృష్టవంతురాలు! లక్షయాభై వేల రూపాయల ఫస్ట్ ప్రయిజ్ నీ కొడుక్కి వచ్చిందిరా అన్నయ్యా! ఒకటి కాదు. రెండు కాదు. లక్షా యాభై వేల రూపాయలు! మా అన్నయ్య పేర నేను కట్టిన బంపర్ ఆఫర్ ప్రయిజ్ మా అన్నయ్యది. అన్నయ్యా! ఇంద తీసుకో ఇది నీసొమ్ము!

(ఆ కవరు కరుణానిధికిస్తాడు. కరుణానిధి దానిని తీసి చదువుతాడు. అందరూ ఆనందాశ్చర్యాలతో శర్మను చూస్తుంటారు.)

క: (చదవడం ముగించి శర్మను కౌగిలించుకుని) ఆహాహా! నేటికిగదా మన కష్టాలు గట్టెక్కాయి నేటి నుండి మనము లక్షాధికారులంగాము. లక్షాధికారులం! నేటి నుండి మానవులం! సుఖాలొస్తే అట్లా ఒక దానిమీదొకటొచ్చి మనకు ఊపిరాడనియ్యవు కష్టాలు వచ్చినా అంతే! నేటికి మా కష్టాలు గట్టెక్కాయి. శాంతా! నేటికి నీ కష్టాల నుండి నీకు విముక్తి కలిగింది. రాజా! రమణా! శర్మా! నేటి నుండి మనము మానవులము. నేను కన్న కలలు నిజములయ్యే సూచనలు కనబడుతున్నాయి. ఇంకా నా కవితాకన్యకు ఏబాధాలేదు. ఆమెను బంగారు తూగుటుయ్యాలలో వూపుతాను. బంగారు జలంతో స్నానం చేయిస్తాను. నా కవితాకన్యకు శరీరమంతా బంగారు మయం చేస్తాను ఇన్నాళ్ళకు నా రచనల ద్వారా సఫలస్వారా ప్రపంచానికి సందేశమిచ్చే శుభఘడియ సమీపించింది. మూలనున్న నా రచనలను ప్రచురించి ఆంధ్రావనికి ఫ్రీగా పంచిపెడతాను. (గబగబా లోపలికిపోతాడు. శర్మ, రాజా, రమణ ఒకరిముఖాలొకరు చూసుకుంటారు. వారిముఖంలో భయాందోళనలు కన్పిస్తాయి. శాంతి వీరి వాలకాలు అర్థంకాక తెల్లబోయి చూస్తుంటుంది)

(ఇంతలో లోపలనుండి 'శాంతా!' అన్న పిలుపు వినబడుతుంది. శాంత కుడివేపు నిష్క్రమిస్తుంది)

రా: బాబాయ్! ఎట్లా బాబాయ్! నాన్నకు తెలిసిపోయింది ఏం అఘాయిత్యము చేస్తాడోనని భయంగావుంది.

ర: (కంగారుగా) అవును బాబాయ్! నాకూ కాళ్ళు చేతులూ ఆడటంలేదు.

శ: (భయపడినా ఆ చిహ్నాలు కనపడనియక) అంత కంగారుపడితే ప్రయోజనం ఏముందిరా చెప్పండి? జరి[illegible] జరి


వెలువ... ...పడును!!

పండితుల, మహాకవుల ప్రశంస లందిన వెద్దండ ప్రభాకరామాత్యుల

ఆముక్తమాల్యద పర్యాలోకనము.

(308 పుటలు. వెల. రు. 6/- పోస్టుఖర్చులు అదనము)

16 ప్రకరణములలో ఆముక్తమాల్యదపై సమగ్రాధికారం సాహిత్య సమీక్ష. ఆముక్తముపై ఇదే తొలి విమర్శ. తెనుగుభాషా సమితియును, సాహిత్య అకాడమియును తప్పక ఆదరింపదగిన గ్రంథమని ఆంధ్ర విశ్వకళాపరిషత్, తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ గంటి జోగి సోమయాజి గారల శుభాశంసలు. ఈ గ్రంథమునకు ఆముక్తమాల్యదపై సమగ్రాధికారులగు శ్రీమాన్ ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యస్వామివారి సుపర్యాప్తమగు ఆంధ్ర సాహిత్య పీఠభూమిక వన్నె చేకూర్చినది.

చక్కని ఆర్టు పేపరుపై ముచ్చటైన (అజంతా ప్రింటర్సు సికింద్రాబాదు) ముద్రణ. ఆర్డరుతో అడ్వాన్సు పంపవలెను.

ప్రతులకు:- బాలసరస్వతీ బుక్ డిపో, కర్నూలు - మద్రాసు.



శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు:- పలూరు. స్థాపితము 1918.

శ్రేష్టమైన 360 రకముల ఆయుర్వేద ఔషదములు విక్రయించబడును.

కేటలాగు, రోగులకు, సలహా ఉచితము.

మాకు ఆంధ్రదేశమునందు 32 బ్రాంచీలు కలవు

గింది; ఎట్లాగో అటాగు ధైర్యం చిక్కబట్టి పరిస్థితుల నెదుర్కొనడమే కర్తవ్యం.

ర: అంతేనా బాబాయ్! నాకు చాలా భయంగా వుంది.

రా: అవును బాబాయ్! ఎంత ధైర్యంగా వుందామనుకున్నా...

క: మీకేం భయంలేదు. మీనాన్నకి నేను నచ్చచెపుతాగదూ. మీరూరుకోండి! అదుగో నాన్నగారొస్తున్నారు! జాగ్రత!

[తొందరగా కుడినుండి కరుణానిధి ప్రవేశిస్తాడు. కోపంతో ముఖం ఎఱ్ఱబడి భయంకరంగా తయారయింది. అందరినీ చూస్తాడు. అతనిలో కోపం కట్టలు త్రెంచుక ప్రవహిస్తుంది]

క: (కోపంగా) ద్రోహులు! నీచులు! తిన్నయింటి వాసాలు లెక్కపెట్టే తుచ్ఛులు నాయింట్లో తిని నాకే ద్రోహం చేశారు. (విచారంగా) ముప్పయ్యేళ్ళ నా పరిశ్రమని బూడిదలో పోసిన పన్నీరుగా చేశారు నమ్మకద్రోహులు! నాకూ, నాకన్న బిడ్డకు ఎడబాటు గావించారు. (కోపంతో రాజాని సమీపించి చెప్పు! ఎవ్వరుచేశారో చెప్పు! ఈపని ఎవ్వరుచేశారు? (రాజు భయంతో మాట్లాడడు) ఏం మాట్లాడ వేం?

రా: (భయంతో) నేను గాదు!

క: (గట్టిగా) మరెవ్వరు? (రాజు దిక్కు మొహంవేసి శర్మని చూస్తాడు) ఛీ! వెధవా! పందీ! నువ్వు నాకు కొడుకువుగావు (అని ఒక్క త్రోపుతోసి గబగబాపోయి శర్మ కాలరుపట్టుకుని) ఏరా వెధవా! ఉద్యోగం లేక నా పంచన పడుండి తింటూ నాకే ద్రోహం చేస్తావురా? చెప్పు! ఈ పని ఎవ్వరుచేశారో చెప్పు! (శర్మ మాట్లాడడు) ఊఁ! చెప్పవేం? (గట్టిగా గుంజుతాడు)

శ: (ఊపిరి బిగబట్టి) అవును నేనే! నేనే అమ్మించాను. నేనే ఈ వుపాయం చెప్పాను.

ర: (కంగారుగా) బాబాయ్! (ముందుకు రాబోతాడు. శర్మ అతన్ని కంటితో నే వారిస్తాడు)

శ: అవును. నేనే చేశాను. ఏం చేస్తావో చెయ్యి! మీ కుటుంబమంతా క్షేమంగా వుండటానికి నా ప్రాణాల్నయినా సంతోషంతో సమర్పిస్తాను. (కరుణానిధి శర్మ కాలరు వదిలిపెట్టి కుర్చీలో కూర్చుని భారంగా నిట్టూరుస్తాడు. జేబులోనుండి పజిల్ ఇంటిమేషన్ తీసి చదువుకొని ఒక్కసారి చిరునవ్వు నవ్వుతాడు.)

క: డబ్బు! లక్షా యాభైవేల రూపాయిలు! నా కూతురును అమ్ముకున్న డబ్బు! (గట్టిగా నవ్వుతాడు. ఒక్కసారి ఇటూ అటూ చూసి లేచి ఆకాగితం నలిపి కోపంతో శర్మముఖంమీద కొడతాడు. కుడివైపు తిరిగి) కాంతా!

కాం: (కుడివైపునుండి ప్రవేశించి) ఏమండీ పిల్చారా?

క: అవును. ఇదే ఆఖరు పిలుపనుకో! ఇక పీడిపీడ మీకుండదు. నా కవిత్వాన్ని అమ్ముకొని సంపాదించిన పసుపు కూడు తింటూ నేను నాజీవితం గడుపలేను. కాని ఒక్క విషయానికి గర్విస్తున్నాను. మా అందరికోసం స్వార్థ పరిత్యాగంచేసి సుఖమయ జీవనము ప్రసాదించిన నా కవితా కన్య, నా ముద్దులకూతురు ధన్యజీవి! కాని నేను మాత్రం ఈ ఇంట్లో వుండలేను. పసుపు కూడు తినలేను. వస్తా! (వెళ్లిపోబోతాడు.)

శ: అన్నయ్యా!

రాజ: (దుఃఖంతో) :— నాన్నా!

కాం: ఏమండీ! (దుఃఖంతో) ఏమండీ!

క: (ఆగి) ఇంక మీరెవ్వరో! నేనెవ్వరో? మీకు నాకూ ఎట్టి బాంధవ్యాలు లేవు. నా కవితాకన్య వద్దకు పోతా (వెళ్లిపోతాడు.)

[అందరూ దిగాలుపడి
చూస్తుండగా తెర] ★

ఈ స్వర్ణోత్సవ సందర్భంలో
మా అభిమానులకు, ఖాతాదార్లకు
మా శుభాకాంక్షలు!
"కోమల విలాస్"
(బోర్డింగ్ అండ్ లాడ్జింగ్)
ట్రంకురోడ్, నెల్లూరు.
ఫోన్: 105
శుచి, రుచి కలిగిన భోజనము,
చక్కని నిర్వహణ.
ప్రొ|| పి. యస్. వెంకటాచలం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
స్వర్ణోత్సవ శుభ సందర్భంలో
మా
హృదయ పూర్వకాభివందనలు
★
బచ్చు వెంకయ్య
(వెండి, బంగారు, పావురోసా నూనెల్లో
టోకు వ్యాపారస్థులు)
టెలిఫోన్ నెం. 5362.
సిద్ధి అంబరు బజారు,
హైద్రాబాదు, (ఆం. ప్ర.)